క్లుప్తంగా

అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

మిర్యాలగూడ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ద్వారానే అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ మిర్యాలగూడ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్, కర్ణాటక రాష్ట్రం కోలార్ ఎమ్మెల్యే కొత్తూరు మంజునాథ అన్నారు. బుధవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ ఇన్‌చార్జ్ పర్యవేక్షకులు, రాజ్యసభ సభ్యులు జీసీ.చంద్రశేఖర్‌తో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికార బీఆర్ఎస్ కుటుంబ పాలనను ప్రజలు అంతమొందించాలన్నారు. ఎన్నికల్లో మిర్యాలగూడ కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డిని ప్రజలు గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ సమావేశంలో ఏఐసీసీ పరిశీలకుడు షేక్ నవాజ్, జిల్లా మహిళ అధ్యక్షురాలు మాధవి, పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, ఎం ఏ.ఆరిఫ్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మైలారుశెట్టి సైదయ్య

త్రిపురారం : నల్లగొండ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా మండలంలోని చెన్నాయిపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మైలారుశెట్టి సైదయ్య ఎన్నికయ్యారు. ఈ మేరకు త్రిపురారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి మైలారుశెట్టి సైదయ్యను జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకపత్రం అందజేశారు. కాగా మైలారుశెట్టి సైదయ్య గతంలో 1989వ, 2001వ సంవత్సరాల్లో చెన్నాయిపాలెం సర్పంచ్‌గా, త్రిపురారం మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా, ఈ కార్యక్రమంలో చెన్నాయిపాలెం సర్పంచ్ నామ రాజు, పోకల వెంకన్న పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు 'డయల్ యువర్ డీఎం'

దేవరకొండ : దేవరకొండ ఆర్టీసి డిపో కార్యాలయంలో నేడు 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటల నుండి 12గంటల వరకు డిపో పరిధిలోని ప్రజలు, ప్రయాణికులు తమ విలువైన సలహాలు, సూచనలు ఫోన్ ద్వారా అందించాలని ఆయన కోరారు. సెల్.9959226311ను సంప్రదించాలని ఆయన సూచించారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఎన్నికల నేపథ్యంలో బుధవారం నిర్వహించిన తనిఖీల్లో పోచంపల్లి రవీందర్‌రెడ్డి అనే వ్యక్తి నుండి రెండు కాటన్ల బీరు బాటిళ్లను తన స్వగ్రామమైన నాంపల్లికి తీసుకెళ్తుండగా హైదరాబాద్ రోడ్డులో పోలీసులు తనిఖీల్లో పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.3600 ఉంటుందని, సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వీరబాబు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రానికి ఫ్యాన్ బహూకరణ

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్‌పేట అంగన్‌వాడీ కేంద్రానికి జూలూరి మల్లయ్య జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు జూలూరు ఉమాశంకర్, శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిలర్ చిలుకూరి రమాదేవిశ్యాం చేతుల మీదుగా కేంద్రానికి ఫ్యాన్ అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చిలుకూరి రమాదేవిశ్యాం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పద్మశెట్టి కోటేశ్వర్‌రావు, అంగన్‌వాడీ టీచరు జి. తిరుమలేశ్వరీ, నేమాని సుజాత, తంబళ్ల సత్యనారాయణ, కుమారీ, ఝాన్సీరాణి ఉన్నారు.

దాడి కేసులో ఇద్దరికి జైలుశిక్ష

నిడమనూరు, పెద్దవూర: దాడి కేసులో ఇద్దరికి నెల రోజుల జైలు శిక్ష లేదా రూ.2వేల జరిమానా విధిస్తూ నిడమనూరు కోర్టు న్యాయమూర్తి బుధవారం తీర్పు చెప్పారు. పెద్దవూర మండల కేంద్రం సమీపంలో యాదమ్మ అనే మహిళ 15-11-2016న మేకలను మేపుతుండగా షేక్ హుస్సేన్ అడ్డుకున్నాడు. అనంతరం మేకలను రాళ్లతో కొట్టి గాయపర్చటంతో పాటు యాదమ్మను దుర్భాషలాడాడు. ఈ క్రమంలో యాదమ్మ తన మేకలను తోలుకుని ఇంటికి వెళ్తుండగా దారి మధ్యలో హుస్సేన్ కుమార్తెలు షేక్ సైదాబీ, షేక్ గౌసియాలు అడ్డగించి ఇష్టమొచ్చినట్లు కొట్టి రాయితో తలపై కొట్టి గాయపర్చారు. ఈ విషయమై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు సైదాబీ, గౌసియాపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. కేసును విచారించిన న్యాయమూర్తి ఇద్దరికి నెల రోజుల జైలుశిక్ష , లేదంటే రూ.2వేల జరిమానా చెల్లించాలని ఆదేశించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

డిండి: రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. ఈ ఘటన డిండి పట్టణంలో బుధవారం చోటు చేసుకుంది. డిండి మండల పరిధిలోని జేత్యతండాకు చెందిన గోపాల్ పని నిమిత్తం బైక్‌పై డిండికి వస్తున్నాడు. ఈ క్రమంలో దేవరకొండ నుంచి అదే మార్గంలో డిండి వైపు వస్తున్న కారు గోపాల్ నడుపుతున్న బైక్‌ను వెనుక నుంచి ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు అతడిని చికిత్స నిమిత్తం దేవరకొండ ఆస్పత్రికి తరలించారు.

సకల జనుల సంక్షేమానికి భరోసా

- మిర్యాలగూడ బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ : సకల జనుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం భరోసా ఇస్తుందని మిర్యాలగూడ బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రకాశ్‌నగర్, నందిపహాడ్, అహ్మద్‌పుర, ఇస్లాంపుర, శాంతినగర్, సీతారాంపురం తదితర కాలనీల్లో భాస్కర్‌రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి వందలాది మంది ప్రజలు హాజరై పూలదండలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా అభ్యర్థి భాస్కర్‌రావు మాట్లాడారు. మున్సిపాలిటీలో రూ.856.30కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. దీంతో ఈ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అమరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ కుర్ర విష్ణు నాయకులు మగ్దూంపాషా, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, మదార్‌బాబా, కమిలి భీమ్లానాయక్, కర్నె ఇందిరగోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

దామరచర్ల మండలం కొత్తపేటతండాకు చెందిన కాంగ్రెస్, సీపీఎం 25కుటుంబాలు డీసీఎంఎస్ చైర్మన్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో, మిర్యాలగూడ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుగట్ల లింగయ్యయాదవ్‌తో పాటు మరో వంద మంది, అలాగే పట్టణంలోని ప్రకాశ్‌నగర్‌కు చెందిన 20 మంది బీజేపీ నుంచి ఎమ్మెల్యే భాస్కర్‌రావు సమక్షంలో వీరందరూ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి భాస్కర్‌రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయా చేరికల కార్యక్రమాల్లో ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ఐల వెంకన్న,



మిర్యాలగూడ : ప్రచారంలో మాట్లాడుతున్న అభ్యర్థి భాస్కర్‌రావు, చిత్రంలో అమరేందర్‌రెడ్డి



మిర్యాలగూడ : భాస్కర్‌రావు ప్రచారానికి హాజరైన ప్రజలు



అడవిదేవులపల్లి : ముదిమాణిక్యంలో బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సిద్ధార్థ



మిర్యాలగూడ : ప్రకాశ్ నగర్ లో మృతుడి కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న భాస్కర్‌రావు

పోతుల శ్రీను, తేలుకుంట్ల శేఖర్, గ్రామ సర్పంచ్ శాంతిప్రకాశ్‌నాయక్, ఉప సర్పంచ్ నాగునాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సైదులుయాదవ్, నాయకుల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి పరామర్శ

పట్టణంలోని ప్రకాశ్‌నగర్‌కు చెందిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్త నల్లకుంట్ల శివరాములు మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు బుధవారం శివరాములు ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలకు పార్టీ కాపాడుకుంటుందన్నారు. ఆయన వెంట ఐల వెంకన్న, తేలుకుంట్ల శేఖర్, రమావత్ బాలు, సత్యం, లింగయ్య, శ్రీను, అంజి తదితరులు పాల్గొన్నారు.

సిద్ధార్థ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

అడవిదేవులపల్లి : అడవిదేవులపల్లి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బుధవారం ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ సమక్షంలో బుధవారం చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలాజీనాయక్, మండల పార్టీ అధ్యక్షులు చిన రామయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు కొత్త మర్రెడ్డి, స్థానిక సర్పంచ్ కొండలు, నాయకులు సింగన్న, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

ఆశీర్వదించండి సమస్యలు పరిష్కరిస్తా

- దేవరకొండ కాంగ్రెస్ అభ్యర్థి బాలునాయక్

చందంపేట, దేవరకొండ, డిండి : ఎన్నికల్లో ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే సమస్యలు పరిష్కరిస్తానని దేవరకొండ కాంగ్రెస్ అభ్యర్థి బాలునాయక్ అన్నారు. బుధవారం మండలంలోని పొగిళ్ల, రేకులవలయం, కంబాలపల్లి, పాత కంబాలపల్లి, గుంతల్‌తండా, డిండి మండల కేంద్రంతోపాటు కందుకూర్, రహమంతపూర్, వావిల్‌కోల్ , రుద్రాయగుడెం, ఎర్రగుంటపల్లి, బ్రాహ్మణపల్లి, సింగరాజుపల్లి, గోనకోల్ గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలను అమలుచేస్తామన్నారు. అనంతరం కంబాలపల్లి గ్రామానికి చెందిన 200కుటుంబాలు జాలె నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అలాగే దేవరకొండ పట్టణ కేంద్రంలో పలు వార్డుల్లో బాలునాయక్ సతీమణి జ్యోతిప్రసన్న, కుమారుడు అభిషేక్ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో చందంపేట ఎంపీపీ పార్వతిచందునాయక్, జెడ్పీటీసీ బుజ్జిలచ్చిరాం, పీఏసీఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి, దేవరకొండలో లక్ష్మీపతి, బత్తుల అమర్, కొర్ర కుమార్, రవి, కొర్ర గౌతమి, ప్రసాద్ డిండిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొందినేని వెంకటేశ్వరరావు, మండలాధ్యక్షుడు రాజేష్‌రెడ్డి, దామోదర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



చందంపేట : : ప్రచారంలో భాగంగా మాట్లాడుతున్న బాలునాయక్

24న ఓటరు అవగాహన సదస్సు



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి

హాలియా : ఈ నెల 24న ఉదయం 10 గంటలకు హాలియాలోని నిర్మలా హైస్కూల్‌లో నియోజకవర్గ స్థాయి ।(స్వీప్) ఓటర్ల అవగాహన సదస్సును నిర్వహించనున్నట్లు హాలియా మున్సిపల్ కమిషనర్ కందిమల్ల వీరారెడి తెలిపారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు, ఎస్‌హెచ్‌జీ సంఘాల సభ్యులకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు ప్రజలు వినియోగించుకునేలా ఎలా అవగాహన కల్పించాలనే దానిపై వారికి దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం నిర్వహించనున్న ఓటర్ల అవగాహన సదస్సుకు ఆర్పీలు, సమభావన సంఘాలు, మున్సిపల్ సిబ్బంది, ఎస్‌హెచ్‌జీ సంఘాల సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి కోరారు.

పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండానే



మాడుగులపల్లి : తోపుచర్లలో స్థానికుడిని ఓటు అభ్యర్థిస్తున్న రంగారెడ్డి



వేములపల్లి : రంగారెడ్డికి అంబేడ్కర్ చిత్రపటాన్ని అందజేస్తున్న నాయకులు

- మిర్యాలగూడ సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి

మాడుగులపల్లి : పేదల పక్షాన పోరాడేది ఎర్ర జెండాయేనని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, ఆ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. మండలంలోని కుక్కడం, గంధ్రవానిగూడెం, తోపుచర్ల, పుచ్చకాయలగూడెం, సీత్యాతండా, బొమ్మకల్లు, గురప్పగూడెం గ్రామాల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై ధ్వజమెత్తారు. పేదలను దోపిడీ చేయడంలో బీజేపీ, బీఆర్ఎస్ దొందూ.. దొందేనన్నారు. హామీల అమలులో బీఆర్ఎస్ ప్రభుత్వం దారుణంగా విఫలమైందన్నారు. ప్రశ్నించే వారుంటేనే ప్రభుత్వాలు సక్రమంగా పని చేస్తాయని, అర్హత లేని వారిని అసెంబ్లీకి పంపొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యుడు పరశురాములు, నాగిరెడ్డి, శశిధర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రొండి శ్రీనివాస్, వేములపల్లి వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులే

వేములపల్లి : అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాడే కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులనే ప్రజలను గెలిపించాలని సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అన్నపరెడ్డిగూడెం, బుగ్గబావిగూడెం, వేములపల్లి మండల కేంద్రంలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచిన తరువాత ఏ పార్టీలో ఉంటారో తెలియని పరిస్థితి ఉంటుందని, అలాంటి వారికి ఓట్లు వేయడం దండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, మండల పార్టీ అధ్యక్షుడు పాదూరి శశిధర్‌రెడ్డి, రొండి శ్రీనివాస్, బీఎస్పీ నాయకులు పుట్టల దినేష్, క్రాంతి, సీపీఎం నాయకులు పాల్వాయి రాంరెడ్డి, రెమడాల పరుశురాములు, భిక్షం, పుట్టల సైదులు, పోలెబోయిన వరలక్ష్మీ, పతాని శ్రీను, నాగమణి, వెంకన్న పాల్గొన్నారు.

వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు

- నాగార్జున సాగర్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి

గుర్రంపోడు : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వంద రోజుల్లో ఆరుగ్యారంటీలను అమలు చేస్తుందని నాగార్జునాసాగర్ కాంగ్రెస్ అభ్యర్థి జైవీర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నడికూడ, కొప్పోలు, చామలోనిబావి, వట్టికోడు, పిట్టలగూడెం తదితర గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య, మాజీ జడ్పీటీసీ గాలి రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, సూదిని జగదీశ్వర్‌రెడ్డి, మారపాక అంబేడ్కర్, రాధాకృష్ణ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు మేలు

హాలియా : కాంగ్రెస్‌తోనే పేద ప్రజలకు మేలు జరుగుతుందని సాగర్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు గోపిశెట్టి నర్సింహ్మా బుధవారం హాలియా పట్టణంలో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జయవీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన గోపిశెట్టి నర్సింహ్మకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నూకల వెంకట్‌రెడ్డి, నెర్మటి వెంకట్‌రెడ్డి, పాండు నాయక్, చల్లా మట్టారెడ్డి, సైదులు, ఉన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్

నిడమనూరు : డబ్బు మూటలు, మాయ మాటలు చెప్పి కేసీఆర్ ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నాడని సీఎల్‌పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు.



గుర్రంపోడు : పిట్టలగూడెంలో జైవీర్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న నాయకులు

నారమ్మగూడెంలో బీఆర్ఎస్‌కు చెందిన నిడమనూరు వైస్ ఎంపీపీ బైరెడ్డి వెంకటరెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌కు చెందిన మండల వైస్ ఎంపీపీ బైరెడ్డి వెంకటరెడ్డికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు పార్టీలోకి వచ్చిన సోమనబోయిన శ్రీనివాస్‌యాదవ్, సృష్టారెడ్డి, బీజేపీకి చెందిన లెంకల సీతారాంరెడ్డిలకు కాంగ్రెస్ కండువాలు కప్పారు. అలాగే మండలంలోని తుమ్మడం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సామా వెంకట్రాములు జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయనతో పాటు అదే గ్రామానికి చెందిన 30కుటుంబాల వారు కాంగ్రెస్‌లో చేరాయి అలాగే వేంపాడు బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రవితో పాటు ఐదుగురు వార్డు మెంబర్లు, సుజయ్, కాంగ్రెస్‌లో చేరారు.

సమన్వయంతో పనిచేయాలి

త్రిపురారం : గ్రామాల్లో కాంగ్రెస్ కారర్యకర్తలు సమన్వయంతో ఐక్యంగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషిచేయాలని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లచ్యతండా సర్పంచ్ పానుగోతు మంక్తా నాయక్‌తో పాటుగా 20 బీఆర్ఎస్ కుటుంబాలు, నీలాయిగూడెంలో 30బీఆర్ఎస్ కుటుంబాలు, నారాయణరెడ్డి ఆధ్వర్యంలో అంజనపల్లి గ్రామానికి చెందిన 20 బీఆర్ఎస్ కుటుంబాల కార్యకర్తలు చేరారు.



పెద్దవూర : ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న తల్లి సుమతమ్మ, సతీమణి అనుశ్రీ

తల్లి, సతీమణి ప్రచారం

పెద్దవూర : కాంగ్రెస్ అభ్యర్థి జైవీర్‌రెడ్డి గెలుపు కోసం ఆయన తల్లి సుమతమ్మ, సతీమణి అనుశ్రీలు బుధవారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అంతకముందు శ్రీ కొందరామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదిలా ఉంటే మండలంలోని పోతునూరు సర్పంచ్ తుమ్మ దుర్గమ్మశ్రీనుతో పాటు పలువురు బుధవారం బీఆర్ఎస్ పార్టీ నుంచి మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానంచారు.

సొంతింటి కల నెరవేర్చిన ఘనత కేసీఆర్‌దే

- నాగార్జున సాగర్ బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్

నాగార్జునసాగర్ : నందికొండ ప్రజల సొంతింటి కలను నెరవేర్చిన ఘనత కేసీఆర్‌దేనని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. బుధవారం రాత్రి నందికొండ మున్సిపాలిటీలోని పైలాన్, హిల్‌కాలనీల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 35ఏళ్లుగా సాగర్ కాలనీల ప్రజలను కేవలం ఓట్లకోసమే వినియోగించుకున్న జానారెడ్డిసాగర్‌ను గ్రామపంచాయతీకూడా చేయలేదని ఆరోపించారు. అనంతరం ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి మాట్లాడుతూ 36ఏళ్లలో జరుగని అభివృద్ధి నాగార్జునసాగర్ ప్రాజెక్టు కాలనీల్లో ఐదేళ్లలో జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జ కడారి అంజయ్య, పెద్దవూర మండల జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, నందికొండ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కర్ణఅనూషారెడ్డి, రాష్ట్ర నాయకులు బ్రహ్మానందరెడ్డి, వైస్‌చైర్మెన్ బిన్ని,కౌన్సిలర్లు మగ్తానాయక్, రమేష్‌జీ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలి

హాలియా : నాగార్జున సాగర్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలని బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్ అన్నారు. బుధవారం హాలియా మున్సిపాలిటీలోని అనుముల, ఇబ్రహీంపేట గ్రామాల్లో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఆప్కాబ్ రాష్ట్ర మాజీ చైర్మన్ యడవెల్లి విజయేందర్‌రెడ్డితో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్ మాట్లాడుతూ కాంగ్రెస్ మాయమాటలు నమ్మి ఓటేస్తే పాముకి పాలు పోసి నట్టేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు వడ్డె సతీష్‌రెడ్డి, దోరేపల్లి వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్లు వెంకటయ్య, ప్రసాద్ నాయక్, కోఆప్షన్ సభ్యులు సైదులు, రావుల లక్ష్మమ్మలింగయ్య, నాయకులు తదితరులు ఉన్నారు.

భగత్‌ను గెలిపించుకోవాలి

త్రిపురారం : నిత్యం ప్రజల కోసం కష్టపడే భగత్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని భగత్ సతీమణి నోముల భవాని, తల్లి నోముల లక్ష్మీ అన్నారు. బుధవారం మండలంలోని కంపాసాగర్, కామరెడ్డిగూడెంలో వారు ప్రచారం చేశారు. సాగర్ అభివృద్ధి బీఆర్ఎస్ పాలనలో జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు దూళిపాళ రామచంద్రయ్య, మహిళ అధ్యక్షురాలు మాధా దనలక్ష్మీ, వనజా రెడ్డి, పులిజాల జ్యోతి, మేదరి శ్రీను, దోరెపల్లి కొండల్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



హాలియా : బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్‌ను గజమాలతో సన్మానిస్తున్న అభిమాని



త్రిపురారం : కంపాసాగర్‌లో ప్రచారం చేస్తున్న భగత్ సతీమణి నోముల భవాని

భగత్ సతీమణి ప్రచారం

నిడమనూరు : మండలంలోని పార్వతీపురంలో బుధవారం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి భగత్ సతీమణి నోముల భవాని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి తన భర్త నోముల భగత్‌ను గెలిపించాలని వృద్ధులను, వికలాంగులను, వితంతు పింఛను లబ్దిదాలరును నేరుగా కలిసి విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ మళ్లీ గెలిస్తే సామాజిక పించన్లు పెరుగుతాయని వారికి వివరించారు. స్థానిక రామాలయంలో బగత్ గెలుపు కోరుతూ భవాని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొల్లం జయమ్మ, సర్పంచ్ వంకా బ్రహ్మన్న, తిరుపతయ్య, మహిళా నాయకురాలు కళావతి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జెండా ఎగరడం ఖాయం

- దేవరకొండ బీజేపీ అభ్యర్థి లాలునాయక్

డిండి : అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకొండ ఖిల్లాపై బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ఆ పార్టీ దేవరకొండ అభ్యర్థి కేతావత్ లాలునాయక్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం మండల పరిధిలోని ఎర్రారం, కె.గౌరారం, గోనబోయనపల్లి, ప్రతాప్‌నగర్, బొగ్గలదొన, చెర్కుపల్లి, బొల్లనపల్లి, ఖానాపూర్, టి.గౌరారం, కామేపల్లి, దాసరినెమలిపూర్, కందుకూర్ గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే దేవరకొండను జిల్లా చేయడంతో పాటు జడ్చర్ల నుంచి మాచర్ల వరకు దేవరకొండ మీదుగా రైల్వే మార్గం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పల్లెకు చేరుతున్న ప్రతి ప్రజా సంక్షేమ పథకాల్లో కేంద్రం నుంచి మంజూరైన నిధులు కూడా ఉన్నాయన్నారు. పంచాయతీల నిర్వహణకు కొన్ని నెలల నుంచి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకున్నా కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులతో ఆయా గ్రామాల సర్పంచ్‌లు కాలం వెల్లదీస్తున్నారన్నారు. దేవరకొండ ప్రజల సాగు, తాగు నీటి కొరకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన డిండి ఎత్తిపోతల పథకానికి నీరు ఎక్కడి నుంచి వస్తుందో ప్రస్తుతం వరకు కూడా ఎలాంటి స్పష్టత లేదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్, ఏటి.కృష్ణ, మండలాధ్యక్షుడు వానం నరేందర్‌రెడ్డి, వనం ఝాన్సి, నరసింహారావు, ఎంపీటీసీ ఏటి.రాధిక, గాయాల రాఘవేంద్ర, అమృత్, అంజి పాల్గొన్నారు.



గోనబోయనపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న కేతావత్ లాలునాయక్

ముగిసిన శ్రీరామాంజనేయ యుద్ధం నాటక ప్రదర్శన



శ్రీరామాంజనేయ యుద్ధం నాటకంలో ఓ సన్నివేశం

మిర్యాలగూడ టౌన్ : ప్రముఖ కళాకారుడు పులి శేషయ్య స్మారక వార్షికోత్సవం సందర్భంగా మిర్యాలగూడ సాంస్కృతిక వేదిక, త్యాగరాజ నాట్య కళాపరిషత్ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీవేంకటేశ్వర ఆలయంలో నిర్వహించిన 'శ్రీరామాంజనేయు యుద్ధం' పౌరానిక నాటక ప్రదర్శన మంగళవారం రాత్రి ముగిసింది. నంది అవార్డు గ్రహీత తడకమళ్ల రామచందర్‌రావు రచించిన రావణ' నాటక ప్రదర్శన కూడా పలువురిని ఆకట్టుకుంది. ఈ నాటక ప్రదర్శనకు ముందు కాటేపల్లి లక్ష్మీనర్సింహామూర్తి అష్టావధాన కార్యక్రమం పలువురిని ఆకట్టుకుంది. ముగింపు కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి హాజరయ్యారు. అనంతరం పురుషోత్తమాచార్యులు, సాయి, శివసుబ్రమాణ్యం, రమణ, కాటేపల్లి లక్ష్మీనర్సింహమూర్తి, వెంగమాంబ, రమణ, జానకిరామశర్మలతో పాటు పలువురిని ఘనంగా సత్కరించారు.

మిర్యాలగూడకు చేరుకున్న విజయ సంకల్ప యాత్ర

మిర్యాలగూడ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని కోరుతూ ఆ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర చైర్మన్ ముత్తినేని వీరయ్య తన వికలాంగుల స్కూటర్ ద్వారా చేపట్టిన విజయ సంకల్ప యాత్ర గాంధీ భవన్ నుంచి ప్రారంభించగా బుధవారం మిర్యాలగూడకు చేరుకుంది. ఈ సందర్భంగా పట్టణంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పోలగాని వెంకటేష్‌గౌడ్, బొప్పని నగేష్, బంటు రమేష్, చిలకల మురళి, భార్గవ్, శ్రీనివాస్‌రెడ్డి, షేక్ లతీఫ్, దర్శనం సైదులు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు తెలంగాణ ముదిరాజ్ మహాసభ మద్దతు



మాట్లాడుతున్న మహాసభ నాయకులు

మిర్యాలగూడ : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణ ముదిరాజ్ మహాసభ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఆ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుండ్లపల్లి శ్రీను అన్నారు. బుధవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమగ్ర కుటుంబ సర్వే జరిపి తెలంగాణాలో అతి పెద్ద కులం ముదిరాజేనని చెప్పి వారి సంక్షేమానికి కృషి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సమావేశంలో ఆ సభ నాయకులు సత్తయ్య, వెంకట్, సీహెచ్.వీరేందర్, సంజీవ, వెంకన్న, రామస్వామి, రోశయ్య పాల్గొన్నారు.

'బీఆర్ఎస్‌ను భ్రష్టుపట్టించిన ఘనుడు జగదీశ్‌రెడ్డి'

నాగార్జునసాగర్ : ఉమ్మడినల్లగొండ జిల్లాలో ఉద్యమకారులపై దుర్మార్గంగా వ్యవహరిచి, వారికి రాజకీయమనుగడ లేకుండా చేసి, బీఆర్ఎస్‌ను భ్రష్టుపట్టించని ఘనుడు మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అని మలిదశ ఉద్యమకారుడు ఎన్ఆర్ఐ గడ్డంపల్లి రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నాగార్జునసాగర్‌లోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. 12నియోజకవర్గాలల్లో గ్రూపు రాజకీయాలను ప్రోత్సహిస్తూ పార్టీని నాశనం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లి శంకరమ్మను తెలంగాణ తల్లి అని ఆలాంటి తల్లిని రాజకీయంగా ఎదగనివ్వలేదన్నారు. అలాగే ఎంతోమంది ఉద్యమకారులు నేడు కనిపించకుండా పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం నోముల వ్యవహారశైలిలో మార్పురావడంతో దూరం జరిగినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఓటమిపాలయ్యే ప్రతి నియోజకవర్గానికి మంత్రి బాధ్యుడన్నారు. ఈ కార్యక్రమంలో గాలిసైదిరెడ్డి, నర్సింహా, పోతునూరు సర్పంచ్ దర్గమ్మ శ్రీనివాస్, ఉద్యమకారులు పాల్గొన్నారు.